జమీన్‌రైతు

ESTD. 1930
Regd. No. H NL. 18
సంపుటి: 59 సంచిక 8
26-2-1988
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు
మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

మధ్యంతర ఎన్నికలే గత్యంతరమా?

★ అందరిదృష్టి సుప్రీం కోర్టు తీర్పుపైనే!
★ శీనయ్య ప్రభంజనం పిల్లగాలైపోయింది!
★ కరెంటుకోత– ఖాళీ ఖజానా!

రాష్ట్ర రాజకీయాల భవిష్యత్తు మరొ సారి కోర్టు తీర్పులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుపీద అవినీతి ఆరోపణలను ధృవీకరిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు 9 తేది విచారణకు చేపట్టనున్నది. ముఖ్య మంత్రిపై అవినీతి ఆరోపణలను విచారించడానికి హైకోర్టుకు అధికార పరిధి వున్నదా లేదా అనే అంశంపైనే ప్రధానంగా సుప్రీంకోర్టు అభిప్రాయం, ఆదేశం వెల్లడికావలసివుంది. ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు సుప్రీం కోర్టుపై కొండంత ఆశ పెట్టుకొనివున్నారు. హైకోర్టు తీర్పు వల్ల ఆయన ఇప్పటికే నైతిక విలువ కోల్పోయారు. ప్రతిపక్షాలు, రాజీవ్‌గాంధీ వ్యతిరేకులైన కొందరు విఖ్యాత న్యాయవాదుల అండతో ఆయన నిలదొక్కుకున్నప్పటికీ ప్రజలలో ఏర్పడిన అనుమానాలు తొలగిపోలేదు.



—'ఆంధ్రపత్రిక' (ఫిబ్రవరి 23)

ఈ దశలో సుప్రీంకోర్టు తీర్పు తన కనుకూలంగా వెలువడితే ఆయన మళ్లీ ప్రజలలో 'నిష్కళంకుడుగా' ప్రచారం చేసుకునే వీలు కలుగుతుంది. కాంగ్రెస్ దాడులను త్రిప్పిగొట్టగలుగుతారు. ఇదే సమయంలో కాంగ్రెస్‌పార్టీ కక్షి [illegible] కూడా సుప్రీంకోర్టు తీర్పుపైనే వున్నారు. హైకోర్టు అధికార పరిధిని సుప్రీంకోర్టు ధృవీకరిస్తే, ఎన్టీఆర్‌కు గద్దె దిగడం మినహా గత్యంతరం వుండదని వీరి ఆశ. జాతీయ ప్రతిపక్ష నాయకులు, న్యాయవాదులుకూడా సుప్రీంకోర్టు తీర్పును శిరసావహిస్తారని, హైకోర్టు తీర్పువల్ల దీనిని వారు ధృవీకరించలేరని, పైపెచ్చు ఇదే నాయకులకు ఎన్టీఆర్‌కు రాజీనామా చేయవలసిందిగా సలహా ఇవ్వడం తప్ప గత్యంతరంలేని పరిస్థితి ఏర్పడుతుందని కాంగ్రెస్ వాదుల భావన.

ఈ ఊహాల్లిట్లా ఒకవైపు సాగుతుంటే, ఇంకొక ప్రక్క హైకోర్టులో పెండింగులో వున్న కేసుకూడా త్వరలో విచారణకు రానున్నది. నరేన్‌రాజు తదితరులు హైకోర్టు ఆదేశానుసారం తమ అఫిడవిట్లను దాఖలు చేస్తున్నారు. ఎన్టీఆర్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలలో ప్రాథమిక సాక్ష్యాధారాలపై హైకోర్టులో విచారణ జరుగనుంది.


* * *




ఈరోజు (26 తేది) జిల్లాలో పర్యటిస్తున్న గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషి

ఒక ప్రభంజనం వలె రాష్ట్ర రాజకీయాలలోకి దూసుకొని వచ్చిన మాజీమంత్రి శ్రీ
—తరువాయి 7 వ పేజీలో

ఇది మా మొదటి వార్షికోత్సవ సందర్భం:
ముకుళిత హస్తాలతో చేస్తున్నాం అందరికీ వందనం!





ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే
మొదటి బార్‌గా మెచ్చి ఆదరించిన
నెల్లూరీయులకు శతకోటి వందనాలు!
ఎప్పటికప్పుడు మార్పు, చేర్పులు సూచించి
మరింత మెరుగులు దిద్దుకోవడానికి
సహకరించిన శ్రేయోభిలాషులకు
ధన్యవాదాలు.

తొలి వార్షికోత్సవం 4-3-88
క్లాసిక్ బార్ & రెస్టారెంట్ A.C.
వినాయక సూపర్ మార్కెట్ మిద్దెపై
ట్రంకురోడ్డు - నెల్లూరు.

ఇప్పటికిప్పుడు ఎన్ని కలుజరిపినా రాజీవ్‌కు మెజారిటీ గ్యారంటీ!

దేశంలో ఏ ప్రత్యేక ప్రదేశంలో నూ గ్యారంటీలేని ఎన్నికల ప్రక్రియ ప్రపంచ ప్రసిద్ధ ఘనత 'ఇండియా టుడే' మధ్య ప్రకటించి. 1984 లోక్‌సభ ఎన్నికలలో వాటి నిర్వహణపై అందరూ పోలింగు అయిపోయిందనుకున్నారు. ప్రధానిగా రాజీవ్ కోసం ప్రయత్నిస్తున్నారు. కేవలం ఎవరికి

'ఇండియా టు డే' అంచనా పోలింగ్‌లో వెల్లడైన వాస్తవాలు

గాంధీ పదవీకాలపై ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించాలని ఇండియా టుడే వ్యవస్థ ఆదివారంనాడు ఓ అంచనా పోలింగు నిర్వహించే కార్యక్రమం రచించుకున్నది. దీనిలోభాగంగా సమకాలీన రాజకీయాల్ని సంపూర్ణంగా అవగాహన చేసుకున్నవారిని ప్రత్యేకంగా ఎన్నుకొని వారి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. మొదటి ఓపీనియన్ పోల్ గత ఆగస్టులో జరిగింది. దానిలో - ప్రభుత్వం ఎన్నికల అంచనా విషయమై ప్రజాభిప్రాయం కోరింది. - ప్రత్యేక ఎన్నికల అంచనా పోల్‌లో ఓటర్ల నిర్ణయంప్రకారం, అనుమానాలకి ఆస్కారం కావలేకుండా లేక్కలు చెప్పేశారు. రాజీవ్‌గాంధీకి దేశంలో ప్రత్యామ్నాయం లేనేలేదని ఇప్పటి కిప్పుడు ఎన్నికలు జరిపితే ఓటెవరికి వేస్తారని అడిగితే ఆయనకు ఓటు వేస్తామని కాంగ్రెస్ పేరు చెప్పారు. ఈ అంచనా ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 345 సీట్లు (63.7 శాతం) వచ్చినా ఆశ్చర్యం లేదంటూంది ఇండియా టుడే. గత ఆగస్టులో ఏరే వేసిన అంచనా 328 సీట్లు. అంచే రోజులు గడిచేకొద్దీ రాజీవ్ ప్రతిష్ఠపెరుగుతున్నదనేదా అర్థం?

పర్యవసానంగా రాజీవ్‌గాంధీ ఆశించినదానికంటే మెరుగైన సేవ చేస్తున్నాడని 36 శాతం మంది మెచ్చుకున్నారు. ఆశించినట్లే వున్నారని 32 మంది అంటే, నిరాశ పర్చిందాడని మరొక 32 మంది నాలుక చప్పరించారు.

వి పి సింగ్‌వంటి నాయకులు రేపులస్వీ వల్లలుగా మిగిలిపోతాయనే వాస్తవాన్ని ఈ ఒపీనియన్ పోల్ స్పష్టంగా చెప్పింది. దేశంలో 79 శాతం మందికి అసలు వీరి మోర్చా అంటే ఏమిటోకూడా తెలియదట. ఫెయిర్‌ఫాక్స్ పేరు వినినవారిశాతం 81; వి పి సింగ్ రాజీవ్‌లలో ఎవరు ప్రధాని కావాలనుకుంటున్నారంటే 68 శాతం మంది రాజీవ్‌కే ఓటు వేశారు. రామకృష్ణ హెగ్డే (15 శాతం), జ్యోతిబసు (28 శాతం) లు కూడా రాజీవ్ సమీపానికి రాలేకపోయారు. వి పి సింగ్ కంటే రాజీవ్‌గాంధీయే నిజాయితీపరుడని 62 శాతం మంది స్పష్టపరిస్తే; వి పి సింగ్ ధనికుల దొత్తు అని దక్షిణ భారతంలోనికి అధిక సంఖ్యాకులు కాపిస్తున్నారు. రాజీవ్ విదానాలు పేదలకు లాభం చేస్తున్నాయని 70 శాతం ఓటర్లు నమ్ముతున్నారు.

శ్రీలంకవంటి సమస్యం విషయంలో రాజీవ్ నిర్ణయాలను మెజారిటీ ఓటర్లు (72 శాతం) బలపరిచారు. దేశంలోని 78 శాతంమంది రాజీవ్‌ను మెచ్చుకున్నారు.

—మిగతా 10వ పేజీలో

ప్రభుత్వోద్యోగంపై గొప్ప అవకాశం

ప్రతినెలా రూ. 100/- చెల్లించండి.
టి. వి. మీస్వంతం చేసుకోండి



KONARK T. V.
Grunding Technology
West germany
రెఫ్రిజిరేటర్లు, వాషింగ్‌మెషిన్లు మొ॥
చాయిదాల పద్ధతిలో మాఁద్ద
పొందండి.
- వివరాలకు సంప్రదించండి -

M/s. SOMETHING SPECIAL
Pinakini Super Market
Trunk Road-NELLORE Phone : 7405

శ్రీ రామకృష్ణా యాత్రా స్పెషల్ సర్వీస్
డోర్ నం. 7/27 గోపురవీధి
రంగనాయకులపేట, నెల్లూరు-524 001
సంపూర్ణ ఉత్తర దేశ యాత్రలు
కాశి, గయ, నేపాల్, కేదారినాథ్, బదరినాథ్, నైమిశారణ్యం, ద్వారకలు, సోమనాథ్, బొంబాయి, పండరీపురంలో సహా
జూన్ 16 లేది మరియు జులై 4 లేదులలో
3 టయర్ ఏ.సి. కోచ్‌లలో యాత్రలు బయలుదేరును.
పూర్తి వివరములకు 1-8-18 లోగా సంప్రదించండి:
-కె. జి. కృష్ణమూర్తి-ఆర్గనైజర్

Hotline Colour T.V.

	హోతరర	క్రొత్తధర
Europa	Rs. 10,300/-	Rs. 9500/-
Erotouch (Remote Control)	11,550/-	10,550/-

2 సంవత్సరములు గ్యారంటీ
సేల్స్ అండ్ సర్వీస్
అధీకృత డీలర్లు
శ్రీదేవి ఏజెన్సీస్
(కార్పొరేషన్ బ్యాంక్ ప్రక్కన)
ట్రంకురోడ్డు-నెల్లూరు ఫోన్ : 5994

పినాకిని తీరం

"వాహినీ"లో రాజకీయాలు?

నెల్లూరులో దాదాపు 36 ఏళ్ల కాలాలు (ఇది ప్రాయోన్ను సమయానికి ఖచ్చితంగా లేదీ తెలియదు) ప్రారంభం కానున్న కార్యకర్తల్ని ఉత్సాహపర్చే రూపాలో కార్యక్రమం రాజకీయ రంగు పులుముకుంటూ వున్నారా రాజకీయ రంగు అవసరంలేదా పోరపాటు, కాంగ్రెస్‌లోని ఒకవర్గం దాన్ని తమ ప్రాబల్యానికి పునాదిగాచేసుకోవడానికి వీలుకల్పిస్తున్నదా అనే సందేహం గవర్నరుగా 17 లేది ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ పి. సి. అలెగ్జాండర్ ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపబోతున్నారనితెలిసి ఈవిధంగా అభిప్రాయపడుతున్నది

* 345 సీట్లు గెల్చే అవకాశం
* వి పి సింగ్ ఎవరో 79 శాతంమందికి తెలియనే తెలీదు
* రాజీవ్ పేదవారి ప్రేమికుడని విశ్వసిస్తున్నారు!

ఈ పర్యవసానానికి సంబంధించి స్థానికంగా ఒకకమిటీ ఏర్పాటుచేయబడింది. ఆ కమిటీసమావేశం ఆమధ్య జరిగింది. అప్పటికి డాక్టర్ అలెగ్జాండర్ లండన్ నుండి రాలేదు: కమిటీనాడు గవర్నరుగా ఎప్పుడు పదవీస్వీకారం చేసేదికూడా తెలియదు. అప్పుడనుకున్నది మన గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషి ప్రారంభోత్సవం జరుపుతారని. ఇప్పుడు ఆకార్యక్రమాన్ని ఎవరు మార్చారో, ఎప్పుడు మార్చారో, ఎందుకుమార్చారో తెలియదు. మన గవర్నరుగారే ఆ గవర్నరుగారిని ఆహ్వానించారా లేక ఆ కమిటీవారే పిలిచారా తెలియదు. కమిటీలో మార్పులు ఎటు వంటివి సూచించబడలేదు. ఆసలు కమిటీ సమావేశమయిందా లేదా జరగలేదు. అయితే ఈ కార్యక్రమం ఏదీ జరగ

జమీన్‌రైతు

ప్రజల నెత్తిన బండ!

రైలు, టెలిఫోను, పోస్టల్ ఛార్జీలు పెంపకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజల నెత్తిన బండవేసింది. పెంచిన రేట్లను బట్టి రైల్వేల ద్వారా 622కోట్లు, టెలికమ్యూనికేషన్సు-పోస్టల్ రేట్లు పెంపకం ద్వారా 549 కోట్లు. మొత్తం 1171 కోట్ల రూపాయలు అదనంగా ప్రజలు ఏప్రెల్ ఒకటో తేదీనుండి సమర్పించుకోవలసివుంటుంది. అసంబద్ధమైన బడ్జెటు ఇంకొకటుంది. దాని పర్యవసానాలు ఎంతగా వుండబోతాయో వూహించలేము.

రైల్వేమంత్రి మాధవరావు సింధియా మహరాజా రైల్వే వినియోగదార్లలో ఏవర్గాన్నీ వదలిపెట్టలేదు. రవాణా, పార్సిలు లగేజి ఛార్జీలమీదనే 264 కోట్ల రూపాయలు అదనపు ఆదాయం వచ్చేటట్లు రేట్లు పెంచారు. అందువల్ల ఎరువులు, చక్కెర, ధాన్యం, పశుగ్రాసం వంటి కొన్ని వస్తువులు మినహా, తక్కిన జీవితావసర వస్తువుల ధరలన్నీ నిప్పులేకుండానే మండిపోబోతాయి. ప్రయాణీకులకు సంబంధించి ప్లాట్‌ఫారం టికెట్ మొదలు ఫస్టుక్లాస్ టిక్కెట్ వరకు ఏ స్థాయినీ వదలిపెట్టలేదు; ఏర్‌కండిషన్డ్ పెట్టెలలో ప్రయాణించే సంపన్నుల సంగతి పోనివ్వండి, రెండవతరగతి సామాన్యుణ్ణి కూడా వదలిపెట్టలేదు. అన్నిరకాల ప్రయాణీకుల పైననే 368 కోట్ల అదనపు భారం పడుతుంది.

సిబ్బంది వేతనాలు పెరుగుతున్నాయి; నిర్వహణ ఖర్చులు ఎక్కువవుతున్నాయి; కొత్తకొత్త రైళ్ళు, కొత్తకొత్త లైన్లు వస్తున్నాయి; పూర్వంతో పోలిస్తే రైలు ప్రయాణం కాస్త సుఖవంతంగానే వుంది; రైలుఛార్జీలు బస్సు ఛార్జీలకంటే తక్కువగానే వున్నాయి. కాని రైళ్ళలో పరిశుభ్రత పెరగలేదు; ఆరువైన తిండి, నోట్లో పోసుకోదగిన కాఫీ టీ నీళ్ళ టిఫిను దొరకడంలేదు; రిజర్వేషన్లకు సంబంధించి అవినీతి అట్లానేవుంది. ఈ విషయాల్లో ఎటువంటి మార్పు రావడంలేదు. దుబారాలను, అవినీతిని అరికట్టి, రెండవ తరగతి రైలు పెట్టెలలో సీట్లకు మెత్తలు అమర్చి పన్నులు కాస్త పెంచినా ఒకరకం. మార్పు చూపకుండా ఛార్జీలను పెంచి ప్రజల చెవులు పిండితే అసంతృప్తి కలుగుతుంది

టెలిఫోను ఛార్జీల పెంపకం చూస్తే హడలెత్తి పోతున్నది. టెలిఫోను పెట్టుకోవడం, ఎస్. టి. డి. వుంచుకోవడం, ట్రంక్‌కాల్సులో మాట్లాడడం ఇకముందు ఒక నేరమా అనిపిస్తుంది; ఈ సౌకర్యం సామాన్యప్రజల పరిధినుండి తప్పించివేయబడడం ప్రభుత్వ వుద్దేశ్యమా అనిపిస్తుంది. టెలిఫోను రెంట్ మొదలుకొని లోకల్‌కాల్ ఛార్జీల వరకు పెంచివేశారు. అట్లనే కవరు, ఇన్లాండు లెటరు, ఎం. ఓ., రిజిస్ట్రేషను... ఒకటేమిటి అన్ని ఛార్జీలు పెంచివేయబడ్డాయి.

టెలిఫోను సర్వీస్‌మరీ అధ్వాన్నంగా వుంది; పోస్టల్‌శాఖలో బేజవాబుదారీతనం పెరిగిపోతున్నది. వీటిని చక్కబరచి, వాటిసేవలను సమర్ధవంతం చేయకుండా ఛార్జీలను పెంచుకుంటూ పోవడం ఏమి న్యాయం? ఎంతవరకు భావ్యం?

కేంద్రబడ్జెటు పన్నులుండబోతాయి; రాష్ట్ర ప్రభుత్వమూ చెప్పకుండా వాయిదాలు వాయిదాలుగా వడ్డించబోతుంది. అన్నీకలసి సామాన్యుని బ్రతుకును దుర్భరంగావిస్తాయి; రూపాయికి విలువ తగ్గించివేస్తాయి!

సాగరుమాత ఉత్సవం

నాగార్జున సాగర్ కుడివైపునున్న సాగరుమాత మందిరములో ఈ నెల 28, 29, మార్చి 1 తేదులలో ఉత్సవములలో పాల్గొని, మాత దర్శనభాగ్యంలో తరించండి.

1-3-88 తేది తేరు

భక్తుడు-ఇనమాల ప్రకాశం

జమీన్‌రైతు

26-2-1938

హరిపుర కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాస్

హరిపుర కాంగ్రెస్‌లో సూరత్ రాష్ట్రపతి (కాంగ్రెస్ అధ్యక్షుడు) గా సుభాస్‌చంద్రబోస్ ఎన్నికైరి. విరమించిన కాంగ్రెస్ అధ్యక్షుడు జవహర్ లాల్ నెహ్రూ.

"బోస్ ఎనిమిది మారులు అరెస్టు చేయబడిరి. 18 సంవత్సరాలలో రెండు భాగాలు పైగా ప్రవాసంలోనే కాలం గడపిరి. దేశమాతకై తన ఆరోగ్యాన్ని బలిగా ఇచ్చిరి."

నెల్లూరు ముచ్చట్లు

(విమర్శకుడు)

సౌరు ప్రెసిడెంటు

పెల్లేటివారు సౌరుబోర్డు ప్రెసిడెంటు గిరికి రాజీనామా పెడతారని ఓల్లకూడు పసీదువద్ద రూమరు. వీరారు. సంగరా మంత్రులమాదిరి వీరికేమి ప్రతిష్ఠంభన వీర్పడ్డది రాజీనామా పెట్టడానికని స్థూలంగా అందరికి అనిపించవచ్చు. కాని లోగుట్టు పెరుమాళ్ళకెరుక. అన్నీ చెప్పరాదుకదా, అన్నీ మూక్కడ కంపలే.

నార్తువోర్డు

కిర్తిరింపడ మెంబరు మొగల వ మందీ విశ్వాస రాహిత్యం పెట్టరాదా గోయింది యోమీద అంటున్నది. ఒక పత్రికావారు. మొగలవమంది బస్టాటు పోసుచేయిందుకోరాదా అని నేనుగూడా అంటాను.

50 ఏళ్ల క్రితం ఈ వారం

పార్టీని సమర్థతతో నడపటానికి నాయకుడు లేనప్పుడు ఇలాంటి చిక్కులొస్తవి. నాల్గునాళ్ల ఆలస్యం కానీ చూద్దాం.

గవర్నరు రాక

స్థానికపత్రికలు ప్రకటించకూడదు

గవర్నరుగారు నెల్లూరు విచ్చేసిన సందర్భమున యల్. పి. హాలులో యివ్వబడిన పబ్లికు సన్మానమునకు కాకానిసేవా క్లాకు టవుకు కంట్రాక్టర్లకు ఆహ్వానములు స్థానిక పత్రికలకివ్వబడలేదుగాను స్థానిక పత్రికలలో గవర్నరుగారి నెల్లూరికి రాక సందర్భమును గురించి ఏ విధమైన వార్తలు ప్రచురించకూడదని నెల్లూరు జిల్లా జర్నలిస్టుల అసోసియేషన్ వర్కింగ్ కమిటీవారు 24-2-1938 న తీర్మానించిరి.

టాకీ వార్తలు

గృహలక్ష్మి

పుట్టినొయ్యేది బిడ్డలకుగాని జాతకాలు వ్రాస్తారు మనవాడు. గృహలక్ష్మినిగూర్చి వారినడిగితే అదృష్టాన్ని గూర్చి తెలుపకపోయినా అధిక్యాన్ని గూర్చిక్రొత్త పోకడలున్నవని చెప్పివేస్తున్నారు. ఇంతకూ పరోమాసం ప్రసవం నేడో రేపో ఎందుకీ క్షోభితం.

○ ○ ○

సారథీ ఫిలిమ్సువారి "మాలపిల్ల" ఫిబ్రవరి 27 వది ఆదివారం పగలు 11-14గం॥కు శుభలగ్నంలో కుడికాలు పెట్టబోతున్నది. శుభాశిస్సులకు పెద్దలంతా ఆహ్వానించాడు ఆమె పుట్టింటివారు.

-చిత్రగుప్తుడు.

కత్తులతోగాక పూల తావులతో ప్రత్యర్థులను చిత్తుచేసే ప్రజ్ఞాశాలి శీనయ్య!

మొన్న 19 తేది జమీన్‌రైతులో బుచ్చి నుండి కె. శ్రీ నివాసులురెడ్డి "ఎన్నికల దులు శీనయ్య" అని ఎత్తిపొడిచారు, ఇది మిడి మిడి జ్ఞానంతో చేసిన విమర్శేగాని సద్విమర్శకాదు. ప్రజాభిమానంతో ప్రజా

జనవాణి

జీవనంలో అంతర్యాగంగా ప్రవించే సమ్మోహనశక్తి శీనయ్య. ఆయన రాజకీయ చాతుర్యానికి దీక్షతకూ నిన్న మొన్నటిదాకా జిల్లాలో నిర్వహించిన రాజకీయ చదరంగం దాలు. కత్తులతో గాక మెత్తని పూలతావులతో ప్రత్యర్థులను చిత్తుచేయగల సమర్థుడు శీనయ్య. అంతటి ప్రజ్ఞాపాటవాలు కల్గిన జిల్లానాయకులు ఇంకెవరున్నారు.

నెల్లూరు —వేల్పుల కామయ్య

హాస్టలు సీట్లను ప్రకటించలేదు

విద్యాసంవత్సరం పూర్తి కావస్తున్నా ఇప్పటికీ హాస్టలు సీట్లను ప్రకటించకుండా విద్యార్థులతో చెలగాటం ఆడుకుంటున్నారు. హాస్టలు సీటు వస్తుందని ఎదురు చూస్తున్న పేదవిద్యార్థులకు దిక్కు తోచటం లేదు. ఇప్పటికైనా హాస్టలు సీట్లుప్రకటించండి.

బుచ్చి -కొప్పర్తి జనార్దన్

టీచరును కొట్టారు

పిల్లకూరు మండలం అంకుల పాటూరులో ఓటర్లజాబితాలు రాసుకుంటున్న ప్రత్యేకోపాధ్యాయుడు ఎన్. శ్రీనివాసులురెడ్డిని కొంతమంది గ్రామస్తులు దావగొట్టారు. తమకనుకూలంగా పని చెయ్యమని గ్రామస్తుల ఒత్తిడి; అయ్యవారు ఒప్పుకోలేదు. దాంతో దెబ్బ తీసుకున్నారు. దోషులను శిక్షించి, ఉపాధ్యాయులకు రక్షణకల్పించండి.

నెల్లూరు -కె. వెంకటేశ్వర్లు

అధ్యక్షుడు

స్నేహిత టీచర్ల సంఘం

ఇంత మంచి ప్రసంగం ఇటీవల వినలేదు

కవిత్రయ జయంతుల సభలో శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి ప్రసంగం ప్రశంసనీయంగా వుంది. మొత్తం సభికులు చెవులప్పగించి విన్నారు. తిక్కన కవితా ప్రతిభపై వెంకురెడ్డి చాలా చక్కటి విశ్లేషణ చేశారు. ఆయన స్పృశించిన కవితాంశం విస్తారమైనది; ప్రస్తావించిన పద్యాలు అసంఖ్యాకమైనవి. వెంకురెడ్డి తన అమోఘ ఉపన్యాస కళ ద్వారా సమ్మందర్నీ ఆశ్చర్యచకితులను చేశాడు. తిక్కనపైన మా అందరిలో అభిమానాన్ని ఇనుమడింపజేశాడు. ఇటీవల కాలంలో ఇంత మంచి సాహిత్య ప్రసంగం వినలేదు మనం. వెంకురెడ్డి ఈ విశేష ప్రతిభా పాటవాలను కలకాలం నిలుపుకోవాలని ఆశీర్వదిస్తున్నాను.

నెల్లూరు. —ఎన్. ఎస్. కృష్ణమూర్తి

★

• ఉత్తరక్రియలు •



మా అన్న

పొన్నలూరు చంద్రప్రసాద్‌రెడ్డిగారు

21-2-88 తేది ఆదివారం అకస్మాత్తుగా స్వర్గస్థులైనారు. వారి ఉత్తరక్రియలు

1-3-88 తేది మంగళవారం నిలుపు

2-3-88 తేది బుధవారం ఎత్తురేపు

వినవలూరులో మా స్వగృహమున జరుగును.

-డా॥ పి. ఎస్. రెడ్డి

ఇరవయ్యేళ్ల తర్వాత నీటి సమస్యకు నేడే జాగ్రత్తలు!

నెల్లూరు పట్టణంలో రానురాను తీవ్రమవుతున్న నీటి సమస్యకు ప్రధాన కారణం, పెన్నా నది ప్రవాహం తగ్గిపోవడమే. నీటి ప్రవాహం తగ్గుతుండటంతో త్రాగునీటి సమస్య పెరుగుతున్నా; ప్రజలకు మంచినీరు అందించడం... దాహం... దాహం... అని పాలకులు చెప్పుకుంటున్నా; త్రాగునీటి సమస్య తీవ్రమవుతున్నా, కారణం వారి దూరదృష్టి లోపం, సమయంలో [illegible] తవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకపోవడమే.

నెల్లూరు సంగతులు

ఈ గతానుభవం మళ్లీ పునరావృతం కాకుండా, మునిసిపల్ చైర్మన్ శ్రీ టి. రమేష్ రెడ్డి మంచినీటి సమస్య పరిష్కారానికి పథకం వేసి పెట్టారు. ఇప్పటి నెల్లూరు జనాభా 8 లక్షలకు మించి ఉంటే రోజుకు 90 లక్షల గ్యాలన్ల మంచినీళ్లు కావాలి. అంతే పెన్నా నది ఇరిగేషన్ గ్యాలరీల సామర్థ్యం 50 లక్షల గ్యాలన్లే. అంటే అవసరానికి, లభ్యతకు మధ్య తేడా సగానికి సగం వుంటున్నమాట. మరో ఇరవయ్యేళ్లకు, 2011 లో ఈ జనాభా 15 లక్షలు దాటుతుందని అంచనా. ఆరోజు నీటి అవసరం కోటి 50 లక్షల గ్యాలన్లు.

అవసరం రెండు పదేళ్ల తర్వాతనైనా, దానికి సరిపడే పథకం ఇప్పటి నుంచే చేపట్టాలి. అందుకే కండలేరు రిజర్వాయర్ నుంచి నీళ్లు తెప్పించడానికి రమేష్ రెడ్డి ఒక పథకం సిద్ధం చేసి, ప్రభుత్వం వద్దకు పంపుతున్నారు. ఆ పథకం కోసం, 28 కి.మీ. కాలువ, 19 కి.మీ. పైపులైను వేయాల్సిన ఈ పథకానికి 11 కోట్లు ఖర్చవుతుందట. ఇప్పటినుంచే పని మొదలెడితే పూర్తికాడానికి ఇది.

ఈలోగా 17 మినీ పంపింగ్ స్కీముల ద్వారా 40 లక్షల గ్యాలన్ల నీరు ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాటిలో 13 స్కీములు పూర్తయి పోయాయట. కాపెన్ని కంటాలుపడితే ఏమి, ఈ వేసవిలో నెల్లూరు పౌరులకు నీటి కటకట అనేదే లేకుండా చేస్తామని హామీ ఇస్తున్నారు రమేష్ రెడ్డి. పై పెచ్చు 8 వేల ఇళ్లకు కొత్తగా కొళాయి కనెక్షన్లు కూడా ఇస్తామంటున్నారు.

మాటల గ్యారంటీ ఆచరణలో రుజువైతేనే పౌరుల మెప్పు పొందేది.

మునుస్వామినాయుడు సంస్మరణ

స్వర్గీయ గూడూరు మునుస్వామి నాయుడు దశమవర్థంతి ఇటీవల నెల్లూరు మహిళా గ్రంథాలయంలో జరిగింది.

—కొరవ 8 వ పేజీలో

గూడూరు దగ్గర

చవకతోపు అమ్మబడును

గూడూరుకుదగ్గర తిప్పవరప్పాడు గ్రామంలో 15 ఎకరాలు నీరుకట్టి యేపుగా పెరిగిన 3 1/2 సం. వయసుగల చవకతోపు అమ్మబడును. కొనదలచినవారు వెంటనే సంప్రదించండి.

దంపూరు పెంచలురెడ్డి

సిరామిక్ ఫ్యాక్టరీ రోడ్ - గూడూరు.

శ్రీ కామాక్షితాయియైనమః

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం

జొన్నవాడ - నెల్లూరుజిల్లా.

వేలం ప్రకటన

నెల్లూరుజిల్లా, బుచ్చిరెడ్డిపాలెం మండలం, జొన్నవాడ క్షేత్రమున వేంచేసివున్న శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానమునందు ఈ క్రింది కనుపరచిన హక్కులను 6-3-88 తేది ఉదయం 11 గంటలనుండి సదరు దేవస్థానం కార్యాలయమువద్ద బహిరంగ వేలము వేయబడును. వేలంపాటదారులు కార్యాలయము పనివేళలలో కార్యనిర్వహణాధికారివారిని సంప్రదించి పొందవలసినదిగా కోరుచున్నాము.

— హక్కుల వివరణ —

1. కొబ్బరిచిప్పలు సేకరణహక్కు 1-4-88 తేది నుండి 31-3-89 తేది వరకు (ఒక సంవత్సరము).
2. ప్రసాదములను విక్రయించుకొను హక్కు 1-4-88 తేది నుండి 31-3-89 వరకు (ఒక సంవత్సరము).
3. తలనీలాలు పోగుచేసుకొనుహక్కు 1-4-88 తేది నుండి 31-3-89 తేదివరకు (ఒక సంవత్సరము).
4. మామిడితోట-సర్వే నెం. 1[illegible] 18[illegible] విస్తీర్ణం య 6-00 లు (ఫలవాయిదు హక్కు 1988-89)

యం. సుబ్బరామయ్య,

కార్యనిర్వహణాధికారి.

ఎవరు బాధ్యులు?



ఉద్యోగంలో చేరిన ఐదేళ్లలో ఒక్క రోజుకూడా ఆఫీసుకి సెలవుపెట్టి ఎరుగడు ఆనందరావు. ఇంటికన్నా గుడిపరిలం అనేసామెత అతని జీవితానికి సరిగ్గా అతికిపోతుంది. ఇంట్లో అనారోగ్యపుతల్లీ, ఎనిమిదో తరగతితో చదువాపేసి తల్లికి తోడుగావుంటున్న పదైనిమిదేళ్ళ చెల్లెలూ, పదోతరగతి చదువుకుంటున్న తమ్ముడూ ఆనందరావు సంపాదనమీద ఆధారపడి వుంటున్నారు. ఆనందరావు మొదట లాయరాఫీసులో పనిచేసేవాడు. మండల రాజ్యం పర్యాప్త ఒస్తీనుంచి పల్లెలాటి ఒక చిన్న బస్తీకి మారాడు.

మూడేళ్ళనుండీ దాదాపు మంచంమీదే గడుపుతున్న తల్లికి బ్రతుకంటే రోసిపోయింది. ఎప్పుడు తీసుకుంటావురా తండ్రి అని గుర్తొచ్చిన దేవుళ్ళకంలా మొక్కుతుంటోంది. తానుపోయేలోగా కూతురు దేవకికి ఆ మూడుముళ్ళూ వేయించేసి పోవాలని ఆమె ఆశ.

"ఒరే ఆనందా, యీ ఏడైనా దేవకినొక అయ్యచేతిలో పెట్టడానికి చూడరా!"

ఇది కథ కాదు!

అని ఆమె కొడుకుని తొందరపెట్టసాగింది. ఆనందరావు జీతం నెల ముప్పై రోజులకీ చాలక నానాయాతనపడుతున్నా, చెల్లెల్ని ఒకింటిదాన్ని చెయ్యాలన్న తపన అతనికీ లేకపోలేదు.

తనకి దూరపుబంధువు ఒకతను బ్యాంకుగా పనిచేస్తున్నారు. అతన్ని కదిపితే కట్నం వద్దంటారు. పల్లెటూళ్లో [illegible] పెట్టకోండి అని [illegible] దాదాపు పదివేలు చేస్తుంది. తల్లినన్నా కష్టంగా, కొద్దిపాటి బంగారం [illegible] సమస్యలేదు. ప్రావిడెంట్ ఫండ్ అడ్వాన్సూ, గవర్నమెంట్ [illegible] పదివేలు వేటింటికే జనవరిలో పెళ్ళి జరిపించాలని ప్లానువేసుకున్నారు ఆనందరావు. మగపెళ్ళివారితో మాట్లాడి జనవరిలో పెళ్ళికి ముహూర్తం పెట్టుకున్నారు. మూడునెలల క్రితమే.

ఇన్నాళ్లూ వాడైనా, పరద్రైనా అష్టకష్టాలుపడి ఎలాగో అయిదునెలల జీతం [illegible] పెనుకున్నందుకు ఆనందరావు ఎంతో సంతోషించాడు ఒక అక్కరకు పర్చింది గదా అని.

సంబంధం కుదరడంతో తల్లి ఎంతో సంతోషించింది. ఈ బరువు కాస్తా దించుకుంటే ఇక పర్వాలేదు తనూ ఒక ఇంటివాడు కావచ్చు అనుకున్నారు ఆనందరావు.

ఏ ముహూర్తాన ఆనందరావుకి ఆ పేరు పెట్టారోగానీ, అది అతనికంత అచ్చిరాలేదనే చెప్పాలి. ఇంటర్ మంచిమార్కులతో పాసైనా, బియ్యేలో చేరదామనుకుంటే తండ్రి పోయాడు అకస్మాత్తుగా. ఆయన చేసిన అప్పులు తీర్చడానికి ఉన్న చిన్న కొంపను అమ్ముకోవాల్సి వచ్చింది. ఎల్ డి సి ఉద్యోగం దొరకడానికి రెండేళ్లు పట్టింది. అప్పటి వరకూ తల్లీ, చెల్లెలూ యిద్దరూ కూలీ నాలికి వెళ్ళక తప్పలేదు. ఉద్యోగం దొరికాక తల్లికి జబ్బుచేసింది. ఇలా ఎప్పటి కప్పుడు ఏదో ఒక కష్టం వస్తూనే ఉంది ఆనందరావుకి. ఎలాగో నెట్టుకొచ్చారు రోజుల్ని.

కట్నం ఇస్తామనిచెప్పిన గడువు దగ్గర పడింది. చెల్లెలు పెళ్ళికని పెట్టిన ప్రావిడెంట్ ఫండ్ లోను శాంక్షనయ్యాక ట్రెజరీలోనే వుండిపోయింది. గవర్నమెంటు ఇచ్చిన ఆర్డర్స్ మేరకి జీతాలు తప్ప ఎలాటి

—కొరవ 10 వ పేజీలో

లక్షల్లో దగా జరిగేచోట కళ్లు మూసుకుంటారు-
వందల్లో తప్పు కన్పడితే వీరంగాలాడుతారు!

బంగారంగళ్ల పన్ను దగాకు అధికార్ల అండే శ్రీరామరక్ష!

చిన్నచిన్న వ్యాపారస్థుల విషయంలో వాణిజ్యపన్నుల శాఖాధికారులు తోడేళ్ళ వంటివారు. జలగల్లాగపట్టి, రక్తం పీల్చడం నేర్చిన కఠినాత్ములు. వందో, రెండు వందలో పన్ను ఎగవేసిన సంఘటన దృష్టికివస్తే వీరు నరమాంసం నోట చిక్కించుకున్న పులుల్లా వీరంగాలు చేస్తారు. అటువంటి బక్క ప్రాణులను హింసించి, కేసులు వ్రాసి, తమ లక్ష్యాలు పూర్తిచేసుకుని ప్రభుత్వం మెప్పు పొందుతారు.

కాని ఇదే ప్రబుద్ధులు పెద్ద వ్యాపారస్తుల ముంగిట్లో పిల్లుల్లా అణిగిమణిగి వుంటారు. లక్షలకు లక్షల పన్ను ప్రభుత్వ ఖజానాకు చేరకుండా వ్యాపారస్తుల గల్లాపెట్టెల్లోకి చేరిపోతుంటే పరమానందంగా చూస్తూ వినోదిస్తారు. అక్కడ నోరెత్తి పలకరు, తప్పులేవీ వెదకరు.

వాణిజ్యపన్నుల శాఖను ఇట్లా హోల్సేల్గా చేసుకొని కానుగోలుచేసిన వ్యాపారస్తులలో బంగారు అంగళ్ళ యజమానులు ప్రథములని ప్రతీతి. నెల్లూరు టౌన్లోనే రోజుకి కనీసం కోటి రూపాయల విలువైన బంగారు అమ్మకం, కొనుగోళ్లు జరుగుతాయని అంచనా. అంటే మాటికే వీరు అమ్మకం పన్ను కట్టితీరాలి. వ్యాపారులందరూ చట్టప్రకారం పన్ను కడితే రోజుకు రెండుమూడు లక్షలైనా వసూలుకావాలి. అయితే నెల్లూరుటౌన్లో ఏ ఒక్క బంగారు వ్యాపారీ నిబంధనల ప్రకారం చెల్లించవలసిన పన్నులో రెండు, మూడు శాతంకూడా కట్టడం లేదనడం అతిశయోక్తి కాని వాస్తవం.

ప్రభుత్వశాఖల పనితీరు-3

బంగారు వ్యాపారస్తులందరూ తాము బంగారుకాని అమ్ముతున్నట్లు పొరపాటున కూడా లెక్కలు చూపరు. అమ్మకాలు లక్షల్లో జరిపినా, వందల మొత్తాలకుకూడా బిల్లులుండవు. అంతా చిత్తుకాగితాలపైనే, లెక్కల్లోవారు 'బంగారువని' చేసినట్లు మాత్రమే చూపుతారు. కొనుగోలు దారే బంగారుతెచ్చి ఇస్తే, తాము కూలీ పని చేసి ఇస్తున్నట్లు వీరు లెక్కల్లో చూపే పద్ధతి.

ఇందుకంటే దగా, ఇంతకంటే మోసం

—కొరవ 8 వ పేజీలో

పార్టీరహితమని పేరు పెట్టినా ప్రతిపల్లెలో పుండు పెడ్తున్నారు!

పంచాయతీ ఎన్నికల కార్యక్రమం ప్రారంభమైంది. నెల్లూరుజిల్లా సంగం లంక ఎన్నిక తప్పితే మిగతా ప్రతిచోటా ఎన్నికలు జరిగాయి. మార్చి 8 తేదీ సాయంత్రం, 10 తేదీ నెల్లూరు, 12 తేదీ కావలి రెవిన్యూ డివిజన్లలోని పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. అంటే మామూలుగా జరుగుతూ వున్నట్లుంది.

జిల్లాలో మొత్తం 942 పంచాయతీలున్నాయి. వీటిలో మేజర్ పంచాయతీలు 46. మేజర్ పంచాయతీలలో వెంకటగిరి; మైనర్ పంచాయతీలలో ముత్తుకూరు, పెన్నవరం, ఇందూపేట, అమ్మవారిపేటలకు అన్నిటితోపాటు ఎన్నికలు జరగలేదు. పిడి బిడినిని కలిసి వెంకటగిరి మునిసిపాలిటిగా చేసే ప్రతిపాదన వున్నట్లుంది. మునిసిపాలిటీలో వీధి పోరాటాలుంటాయి. వాళ్ళతో యేమోకాని, పన్నులభారం, సౌకర్యాలు తీసికట్టుగా వున్నప్పటికే ప్రయోజనమా వుంటుంది. హోరా భావాలనుకుంటే మునిసిపాలిటిని కోరవద్దు; పన్నుల బరువు, అధికార్ల బాధ లేకుండా వుండాలంటే పల్లెలు మేలు. పేపరుగొప్ప పూరు దిబ్బ అన్నట్టు వెంకటగిరి పంచాయతీ అయినా, అవాదిగా అది టౌన్‌గానే వ్యవహరింప బడుతున్నది. టవున్ అనకుంటే రాజగోపురం వీధి అనాలో, బజారు అనాలో అర్థం కాదు. ఏమైనా వీధులు బాగుపడ్డాయి. మంచి ఎన్నికలకు ముందు రాజారావుగారు ఆరడిలో వైకుంఠంచుట్టి వెనుకవున్న తరగలకు, ఆదిపరులకు ఆదరువులు అంటూ ఒక్కలో కలపించి శ్రీమంతవిశ్వేషన్ లేదోవుంగనుపర్చారు. వాళ్ళలో మనిషుకు విశ్వేషన్ వుండదట; ఇది పిచ్చి కార్తగా ప్రపంచంచే పరిమేషికారు, అనాగరిగా వున్నదే.

పంచాయతీ ఎన్నికలు పార్టీరహితంగా జరుగుతాయని ముఖ్యమంత్రిగారు చెప్పివున్నారు. దాన్ని గురించి మాట్లాడ్డం కాని ఆచరణయోగ్యం కాదు. అభ్యర్థులను పెట్టి పోటీ చేయడంలేదుగాని, వ్యక్తిగతంగా స్టైకిల్ గుర్తు లేకుండా పార్టీమైనన్ని పంచాయతీలను మీరు చెప్పండి. మీరు చెప్పినవి కాక మరిన్ని వుంటాయి. ఇవి కాక ఎన్నికలు జరిగిన పంచాయతీలలో ఎన్నికలు జరిగిన తీరు ఎలా వుంది? ఎవరు ఎక్కడ ఎన్ని గెలిచారు? ఎవరు ఎక్కడ ఎన్ని ఓడిపోయారు? ఎవరు ఎక్కడ ఎన్ని ఏకగ్రీవాలు చేసుకున్నారు? ఎవరు ఎక్కడ ఎన్ని ఏకగ్రీవాలు కాకుండా అడ్డ

నెల్లూరు చుట్టుపట్ల
విహార్మకుడు

గవర్నరు రాక

గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషి 26 తేది విజయం చేస్తారు. నెల్లూరులో సీ. వి. శంకుస్థాపన, హాస్టలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. తర్వాత మర్రిపాడు మండలం కృష్ణాపురంలో కేంద్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్న ప్రతిష్ఠాకరమైన నవోదయ స్కూలును దివ్యను రత్తి ప్రారంభిస్తారు. ఈ స్కూలు మండలాల నుండి స్థలం సేకరణ, రాత్మాకూరు భవన నిర్మాణం, ప్రారంభోత్సవ కార్యక్రమం తదితరాలన్నీ ఎమ్మెల్యే శ్రీ రాజమోహనరెడ్డి వ్యక్తి కృషితో జరిగినవన్నాయి. చేతి ఏలుబడిలో కూడా బాగానే వదిలించిరట. గండి పాళెంలో ఒక రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటుచేస్తూ, తెలుగుగంగా తరువాయిగిరి తరలింపుగా అన్ని పనులను ప్రారంభించి పెడితే, రాజమోహనరెడ్డి పదవికి సార్థకత చేకూర్చి పెట్టే సంస్థ ఇది.

సాయంత్రం నెల్లూరులో గిరిజనుల సభ, కాకాణి రత్నం, ఇందిరమ్మ రూపవాణి కార్యక్రమాలలో పాల్గొనవలసివుంది.

శ్రీనయ్య నెలూరు పర్యటన వాయిదా

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి నెల్లూరు జిల్లా పర్యటన వాయిదా పడింది. 6 తేది వరుసగా అన్ని ప్రధాన మండల కేంద్రాలలో ఆయన పర్యటించవలసింది. పర్యటనా కార్యక్రమం ప్రకటించారు కూడా. అయితే పంచాయతి ఎన్నికలు ప్రారంభం కావడంవల్ల ఈ సభలు వాయిదా వేస్తున్నట్లు శ్రీనివాసులురెడ్డి 25 తేది పత్రికలవారితో చెప్పారు. తదుపరి తేదీలు తర్వాత ప్రకటిస్తారట.



నవోదయ పాఠశాల ప్రవేశ పరీక్షలో ఎంపికైన శాంతినికేతన్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థిని

కిరణ్మయి

మరియు మా పాఠశాలనుండి శిక్షణ పొందిన 9 మంది విద్యార్థులలో 4 గురు ఎంపికైనారు. మే నెల 15వ తేది జరుగబోవు ప్రవేశ పరీక్షకు శిక్షణకోరు విద్యార్థులకు మా పాఠశాలలో Screening Test జరిపిన పిదప శిక్షణ మార్చినెలలో ప్రారంభించబడును. సీటు రిజర్వు కొరకు వివరములకు సంప్రదించండి.

శాంతినికేతన్ ఇంగ్లీషు మీడియం స్కూలు

మిలిటరీ కాలనీ, నెల్లూరు-4 ఫోను : 7878, 8387

• అశ్రుతర్పణం •



నాయ అత్యంత ప్రియమైన నా మేనల్లుడు, నా శ్రేయోభిలాషి

ప్రసాద్‌రెడ్డి

(పొన్నలూరు చంద్రప్రసాద్‌రెడ్డి-విడవలూరు)

అకస్మాత్తుగా, చిన్న వయస్సులోనే మమ్ము దుఃఖసాగరమున ముంచి స్వర్గస్థుడైనాడు

వారి స్మృతికి మా అశృతర్పణం.

విజయులురెడ్డి-ఇస్కపాళెం



వెంకటగిరి పాదయాత్రలో జనార్దనరెడ్డి బృందం. ఎడమనుండి వరుసగా: గౌస్‌మొహిద్దీన్, జె. కె. రెడ్డి, నెలకం శంకరరెడ్డి, జనార్దనరెడ్డి, దేవకుమారరెడ్డి, చివర్న పనల పెంచలయ్య. కుడివైపు చిత్రం: చెన్నసముద్రం గ్రామంలో నులకమంచంమీద ఆసీనులై హరిజనులగోడు వింటున్న జనార్దనరెడ్డి, ప్రక్కన పిల్లి పుల్లారెడ్డి.

పెదయాచసముద్రం భూముల దురాక్రమణకుకుట్ర!

"దారి డొంకలు
లేని పూళ్లన్నా
మన పల్లె కొంపలు
దమ్మిడీకి పనికిరావన్నా"

-అని అర్ధ శతాబ్దానికి ముందు పాట రూపంలో చిత్రించబడిన మన గ్రామాల పరిస్థితి ఈనాటికీ అట్లనేవుంది. అన్ని గ్రామాలు కాకపోయినా వెంకటగిరి పగ్గెరా మెట్టప్రాంతాల పల్లెటూళ్లు ఇంకా ప్రపంచంతో సంబంధం లేకుండా దిక్కు మొక్కు లేకుండా పడివున్నాయి. ఆనాటి పై పాట ఈనాటికీ ప్రాణంతోనే వుంది; దానికి కాల దోషం పట్టలేదు.

మొన్న మాజీ రెవెన్యూ మంత్రి జనార్దనరెడ్డి వెంకటగిరి తాలూకాలోని పది హేను పల్లెలను పాదయాత్రద్వారా పర్యటించి ప్రజలను పలుకరించినప్పుడు సర్వే సర్వత్రా ముక్తకంఠంతో వినిపించిన ప్రధాన కోర్కె- "మాకు రోడ్డు కావాలి!"

> పాదయాత్రలో
> జనార్దనరెడ్డికి
> హరిజనుల గోడు

అనేదే. దాదాపు మూడు దశాబ్దాల పంచాయతీ రాజ్యంలో, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు ప్రజా ప్రతినిధులుగా ఎందరో చెలామణి అయిన ఆ తాలూకాలో, ఏపార్టీ అధికారానికివస్తే ఆ నాయకుడికి గొడుగుపట్టే ప్రభువులున్న ఆ ప్రాంతంలో మట్టి రోడ్డుకూడా నోచుకోని పల్లెలున్నాయంటే ఏమనుకోవాలి. ఆ తాలూకాకు పట్టిన శని వదలలేదనుకోవాలి.

పెదయాచసముద్రం హరిజనులు నాగోలుకు వచ్చి తమ గ్రామం సందర్శించవలసిందిగా పట్టుపట్టారు; గంట పడుకొందు; మాడు మాడిపోయే ఎండ; దారిలేదు. ముళ్లు, పొదలు, రాళ్లు, బురద- దరదాపు ప్రాయంగావున్న ఆ దారిన రెండు మైళ్లు నడిచివేరారుజనార్దనరెడ్డి. ఒక నులకమంచం వేసి ఆత్మీయంగా ఆప్యాయంగా ఆసీనులను

—కొరవ 7 వ పేజీలో

కోట గొడ్డుపోయిందా?

ఇటు చంద్రశేఖరరెడ్డి, అటు శ్రీనివాసులురెడ్డి కుమారులు పోటీకి సిద్ధమై గ్రామంలో వుద్రిక్త వాతావరణం ఏర్పడగా, ప్రజల కోర్కెపై తన సోదర ద్వయం సమ్మతితో సర్‌పంచ్‌గా నిలబడుటకు తాను సమ్మతించానని: తనకు చంద్రశేఖరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి - ఇద్దరూ అన్నలేనని, ఇద్దరూ సమానమేనని, తాను ఎవరికీ ఏ వర్గానికీ అనుబంధితుడ్ని కానని శ్రీ నల్లపరెడ్డి సుబ్బారెడ్డి ప్రకటిస్తున్నారు.

సుబ్బారెడ్డి మంచివాడు; కాదనం. కాని కోట పంచాయతీ శాశ్వతంగా నల్లపరెడ్డి వారి దేవిడీలో వుండవలసిందేనా? ఆ పదవిని అధిష్టించడానికి, ఆశించడానికి అంత పెద్దవూళ్ళో అర్హులైన వ్యక్తి ఎవ్వరూ లేరా? కోట అంతగా గొడ్డుబోయిందా? వాళ్ళు తమ కీలుబొమ్మయినా మరొకరిని పెడితే తమకే ఎంత గౌరవంగా వుంటుంది?

స్వాతంత్ర్యం తర్వాత ప్రజలలో భయము, బానిస మనస్తత్వం పెరుగిపోయినట్లున్నాయి.

మరణాలు

పిడవలూరు కాలేజ దాత స్వర్గీయ పొన్నలూరు రామచంద్రారెడ్డి పెద్ద కుమారుడు, లియో ఫైనాన్స్ అనే సంస్థను నెలకొల్పి మద్రాసులో వుంటున్న సహృదయుడు శ్రీ చంద్రప్రసాదరెడ్డి (44) లివర్ వ్యాధితో 21 తేది హఠాత్తుగా మరణించాడు. ఆయనకు భార్య ఒక కొడుకు, ఒక కుమార్తె వున్నారు. ఆయన తమ్ముడు డాక్టరు శ్రీనివాసులురెడ్డి 'అపోలో'లో జి. ఎ. టి. స్పెషలిస్టుగా వున్నాడు.

* * *

విద్యానగర్ కాలేజిమేనేజరు శ్రీ కె. రామకృష్ణారెడ్డి తండ్రి శ్రీ కాటంరెడ్డి రామరెడ్డి (82) తురిమెర్లలో 17 తేది కాలధర్మం చెందాడు. ఆయనకు భార్య, నల్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

* * *

తలమంచి మాజీ సర్పంచ్ స్వర్గీయ వేగూరు వెంకటసుబ్బానాయుడు కుమారుడు, 'ఆంధ్రాబ్యాంకు' ఆఫీసరుగా చీరాలలో పనిచేస్తున్న భవాని శంకర్ (38) 24 తేది ఆఫీసులో పనిజేస్తూ గుండెపోటు వచ్చి తలవాల్చేశాడట. పాపం, చిన్న వయస్సు; భార్య, చిన్నపిల్లలు: ఇటువంటి చావులు మనసును వికలం చేస్తాయి.

* * *

కావలి ఉపాధ్యాయ పెదరేషన్ నాయకుడు శ్రీ పూండ్ల రమణారెడ్డి (65) 11

—కొరవ 7 వ పేజీలో

శుభాకాంక్షలు

28-2-88 తేది ఆదివారం

ఉదయం ప్రారంభింపబడుతున్న

ఆర్.ఆర్ ఎంటర్ ప్రైజస్

ఆర్. ఆర్. స్ట్రీట్, నెల్లూరు.

సింహపురీయుల సేవలో దినదిన ప్రవర్ధమానం కావాలని మా ఆకాంక్ష.

కారల్ టైలర్స్

పొన్నలగడ్డవారి వీధి,
ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఫోను : 7136

PENING SHORTLY
(Air conditioned)
78, Pondy Bazaar
T. Nagar
Madras-600017
Computorised Tailars
Phone : 447786

మధ్యంతర ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

వెల్లటూరి శ్రీనివాసులు రెడ్డి ఇప్పుడు, వీరు నాలుగవ మిగిలిపోయారు. అయన ప్రభావం ఇంకా ప్రభుత్వంపైన. అతని ప్రభావంలో పెద్దగా కనిపించటంలేదు. కాబట్టి శిల్పి మార్చి తమరు, లేని ఆరోపణలే చేసే పని చేస్తూ పోతుంటంతో ప్రజలలో అసక్తి సన్నగిల్లుతూవుంది.

రాయల్యాని ఉప ఎన్నికలో కాంగ్రెసు ఓటమిచూడా అయన్ను విమర్శించ పరింది. ఇంకొక ప్రక్క వీరయ్య సేన నాయకులలోనూ బయలుదేరి ప్రారంభమైనాయి. కక్షసాధింపు నాగభూషణం వల్లగా తప్పుకొంటున్నారు. ఎస్టీఆర్ వ్యక్తి పూజను ప్రోత్సహిస్తున్నారని అయన్ని వ్యతిరేకిస్తుంటే, వీరయ్య అయన్ను మించి పోతున్నారని, అందువల్ల దూరంకావడమే మేలని నాగభూషణం అంటున్నారు. శ్రీనివాసులుకెట్టి కాంగ్రెసు వాదులకు చిగురు కావడం, రాజీవ్‌గాంధీతో తీయించుకున్న ఫోటోలను మనంగా ప్రదర్శించుకోవడం రాజగోపాలరెడ్డికి గిట్టదంలేదు.

ఒక ప్రవాహంలాగా యమ్మెల్యేలు లవ దగ్గరకు వస్తారని శ్రీనివాసులురెడ్డి చెప్తుంటిన మాటలు.వట్టివికావడంతో ఆయన వెనుక చేరినస్వజనం కూడాపునరాలోచనలోపడ్డారు. కృష్ణ, నాగేశ్వరరావు వంటి

నెల్లూరు 1.వ అడిషనల్ డి. ము. కోర్టులో

I. A. No. 138/88

O. S. No. 110/88

కొమరా మాలకొండయ్య —పిటిషనరు

1. కె.పెదరంగయ్య పగైరా.-రెస్పాండెంట్లు

1. కొమ్మి పెదరంగయ్య 2. వుల వ సుబ్బయ్య పురవ్ ఆం క య్య (తండ్రి వరసయ్యో) అనువారికి:

— పిటిషనర్ నోటీసు —

పిటిషనరు రావా షెహ్యాలు చూపికి సంబంధించి మీమీద దెంపొరరీ ఇంజక్షన్ కోరుడూ పై పిటిషన్ దాఖలుచేసి వున్నాడుగనుక మీకు యేమైనా ఆక్షేపణ వున్నయెడల స్వయంగాగాని, అడ్వకేటు గారిద్వారా గాని వాయిదా అయిన 2-3-88 తేది పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలను. లేని యెడల మీపరోక్షముడు తీర్మానించబడును.

—యం. కె. సింగరాజు,
పిటిషనరు తరపు అడ్వకేటు.

Notice under order 5 Rule 1 of CPC

దరిని డి॥ ము॥ కోర్టులో

ఓ. ఎస్. 197/87

సిండికేట్ బ్యాంక్ దరిని ప్రధానంచెర్ పై ఇట్స్ మేనేజర్ -వాది

మాలవాది ఆదినారాయణ పగైరాలు -ప్రతివాదులు

వి 1 మాలవాది ఆదినారాయణ

S O గురవయ్య

నాకిది తుద్దు పిరయవాశం దరిని అను వారికి.

ఈ సందుసు వారి దావా కాని రాబట్టు కొనుటకుగాను మీ పైన దావా దాఖలు చేసి వున్నాడు. కాబట్టి మీకేమైన ఆక్షేపణలు వున్నచో 9-3-88 తేది వ॥ 10.30 గంటలకు హాజరై తెలుపుకోవలను. లేనిచో మీ పరోక్షమన తీర్మానించబడును.

-మర్తవూరి శ్రీనివాసమూర్తి
వాది తరపు అడ్వకేటు

నీసి ప్రముఖులు చాలా మంది ఉన్నారు. కుమ్మక్కు ఎత్తులేసి, సంవత్సరం నిండకుండానే స్థానాన్ని రాజీనామాలో శ్రీనివాసులుకి అసిస్థానం అయినాసమానమే. అటువంటి అవకాశం ఆనుకూలమైన్లో చారిత్ర సూచన కనిపించడం లేదు.

□ □ □

కోట్లకిరీట్లు, వీరయ్య సేనలంటే ఎన్ని అరవు ఎక్కువగా కవర పడుతున్న విషయం. బద్రిక పరిస్థితి. రాష్ట్రం దివాలా తీసినవన్న సంగతి ఎంత తాగ్రత పడినప్పటికి బహిర్గతమైపోయింది. ఈ నెలలో వర్షాభుత్వోద్యోగుల జీతాలలో 10శాతంకోత విధించాలని తలపెట్టారు. రద్దుకోగిపోర్టని మానుకున్నారు. వీసమెత్తుపని చేయకుండానే చిల్లిగవ్వ ఇబ్బులేదు. దొక్కిసం రాశి అయిపోయింది. ఓరంటు కోతవల్ల పరిక్రమలు మూతపడిపోయాయి. రద్దులరంగం వన్నుం వసూలు పడిపోయింది. రాబడి తగ్గింది. ప్రభుత్వం పరిశ్రమలు తెరవాలంటే కరెంటవ్వాలి; కరెంటివ్వడానికి థర్మల్‌స్టేషన్లు, హైడ్రోస్టేషన్లకు మరమ్మత్తులు చేయాలి. అందుకుడబ్బుకావాలి. అదేలేదు. అందువల్ల మళ్లీ పతనం. విపవలయంలో కూడుకపోయింది ఆర్థికవ్యవస్థ. పర్జిజర్వ్‌నిధిని మళ్ళించడానికి పంచాయితీ ఎన్నికలు ప్రకటించారు. కానీ అదెంతో కాలం ఫలితమివ్వదు. ఏక్కడివక్కడ నిల్చిపోయిన అభివృద్ధి పనులు ప్రజల దృష్టినుండి తప్పించుకోలేవు. పరిస్థితి ఇట్లే కొనసాగితే సబ్సిడీ బియ్యంకూడా పర్గీమాదంలో పడుతుంది. ఆ చిక్కు సమస్యను తప్పించుకోవడానికి ఎస్టీఆర్ మధ్యంతర ఎన్నికలు ప్రకటించినా ఆశ్చర్యం లేదని పరిశీలకుల ఊహ.

ఆర్థిక వ్యవస్థను పునరుత్తీవింపచేయడానికి ప్రభుత్వ స్థాయిలో గట్టి ప్రయత్నమేదీ జరగడంలేదు. సైకిళ్ళలో తిరుగుతారా, గుడిసెలలో కాపురాయింటానికి ఉత్సాహం ప్రసంగాలు తప్ప, ఆచరణాత్మక పథకాలు, పరిశీలనలోకి రావడం లేదు. తెలుగుదేశానికి ఓట్లేసిన పాపానికి ప్రజలంతా ప్రాయశ్చిం చేసుకోవలసిన రోజు దగ్గరలోనే వుంది. ★

పాదయాత్రి

(6 వ పేజీ కొరవ)

టాడు. అత మగ చుట్టుచేరి ఎంతో కాంగా దరవై కుటుంబాలకు చెందిన తాము సాగ చేసుకుంటున్న భూమిని, ఒక వ్యక్తి పోర్జరీ రసీదులు సృష్టించి సెటిల్మెంటు ద్వారా న్యాయ చేయడానికి కుట్ర పన్ను తున్నాడని, తమ నోటికాడ కూడు లీయ కుండా కాపాడమని వాడు జనార్దనరెడ్డిని విన్నవించుకున్నారు.

పిట్టపాలెంలో ప్రవర్త పరచాన్ని చెప రవలాడింది లము ప్రసంగం చేయడంతో జనార్దనరెడ్డి వాదయాత్ర ప్రారంభమైంది. ఉదయం 9 గంటలకు నడక లంచిమిటకుంటే కమ్మవారిపాలెంలో రాత్రి కాదు ఎక్కేటప్పటికి పదకొండు అయింది. మధ్యాహ్నం 4 గంటలకు మోపూర్లో భోం చేస్తే, రాత్రి ఒంటిగంటకు వాకాలలో తింది; పదిహేను గ్రామంలుపుమాడు పది హేనుమైల్లు నడక, అయన వాదయాత్రలో స్థానికులు పాదిలేది వెంకటస్వామిరెడ్డి, వెలిగం బంటిరెడ్డి, పల్లి పుల్లారెడ్డి, నెల్లూరు నుండి పోయన ఖ. కాం. కోశాధికారి జె. కె. రెడ్డి, పార్లమెంటు మాజీ సభ్యులు పసుల పెంచయ్య, గొనుమిమిపాడ్డిని, యూత్ కాంగ్రెసు కార్యదర్శి దేవకుమార్ రెడ్డి; ఇంకా ఎంతో మంది యువ

జిల్లా వార్తలు

(5 వ పేజీ కొరవ)

వచ్చుచూశారని, అత్యవసర మందులు అయినే ప్రిస్క్రిప్షన్లిస్తే, ఇదే విద్యార్థులు తెర్చారని, ఓకిన్న జరుగుతున్న సమయంలోనే ఆమె ప్రాణాలు విడిచిందని చెప్తున్నాడు.

మొత్తంమీద ఈ సంఘటన ఏవాదాస్పదంగా మారింది. ఒక్క కారణమే అన్నట్లు కాదు. నెల్లూరు హెడ్ క్వార్టర్స్‌లోకూడా ఇటువంటి సంఘర్షణలో విమర్శలు వస్తూవున్నాయి. కావలి సంఘటనలో ఆ డాక్టర్ తప్పు వున్నదీ లేనిదీ మేము నిర్ధారించి చెప్పలేము కాని, కొన్నిపెద్ద డాక్టర్ల అసహనంవల్లనే ఆమాయకుల ప్రాణాలు పోవడం వాస్తవమని మాత్రం చెప్పగలం. విద్యార్థులు ఆరోపణ చేస్తే, వారికి లేనిపోని మందర్తేలు అంట గట్టడం కంటే, డాక్టర్లు తమ ప్రవర్తనపై, విధి నిర్వహణలో చిత్తశుద్ధిపైన ఆత్మ పరిశీలన చేసుకోవడం అవసరం.

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ కొరవ)

లేది దివంగతుడైనాడు.

□ □ □

కావలి పంచాయితీగా వున్నప్పటినుండి మునిసిపాలిటీ అయిన తర్వాతకూడా చని పోయే క్షణంవరకు గమనిస్తూనే పనిచేస్తూం దిన షేక్ మీరామొహిద్దీన్ (57) 28 తేది గుండెపోటుతో మరణించాడట.

ఇవేమి గుండెలో, ఇవేమి పోట్లో భయంకరంగానే వుంటున్నాయి.

బందిపోట్లు దొరకలేదు

వెంకటగిరి, శీర్థంపాడు, దుత్తలూరు వగైరా టోపిడిలు, హత్యలకు సంబంధించిన బందిపోట్లు శంకరయ్య దొరకలేదు సరిగదా; 20 తేది రాత్రి మనుబోలు సమీపం కాగితాలపూడువద్ద తోటలోవున్న కె. నర్సింహారావుఇంటి ఇల్లు పట్టుకొరాయ; అయితే ప్రత్యక్షసాక్షులు కాంచివారులు పోగయ్యేసరికి పారిపోయారట. దొంగ లనాలు ఎక్కువగానే వున్నాయి.

పోలీస్ ప్రభువులు పరాభవ చిత్ర గిస్తున్నారు!

నీటిమట్టం

పెనగిలి రిజర్వాయరు	19.00 అ.
సర్వేపల్లి రిజర్వాయరు	4.81 అ.
నెల్లూరు బెరువు	17.82 అ.

నెల్లూరు బజారు

మొంగోలుకులు	(పాంవి)	2800.00
"	(క్రొత్తవి)	1600.00
మసూరి		1900.00
బి. ఆర్. 20		1800.00

In the Court of the District munsif Gudur

E P No 6/1987

G O S No- 301/1983

Janamsetti KoteswaraRao -D. H. R

Prudhivi Venktaratham -J. D. R.

వేం ప్రకటన

పై నెంబరు దావా చూపరి శ్రీ జానిని రాజీ కొనుటకుగాను క్రింద సమరణ షెడ్యూలు దాఖ ఆస్తిని తే 7.8.88 దిన పై కోర్టులో ఉదయం 10-30 గంటలకు బహిరంగముగా వేలం చేయబడును. కావున తెలియజేయనైనది.

—షెడ్యూలు—

Nellore Dt. Registrarion Gudur - Sub Dt Regn. House properly situated in Chennuru Village Comprised in.

W No. 11 D No 128 (E); Raja street (Road) (S): Kottam of P. venkateswarlu D. No. 11/124 (w): Porambоku. (N) House of Challa Navaneethamma D. No. 11/129 Extent 400 Sq feet.

D. H. Value Rs 5000/-
Amins value Rs. 10,000/-

N. S. Natarajan
Advocate, Gudur.

In the Court of the IV Addl. Dist. Munsif NELLOR

E p. 2-3/87

O. S. 635/85

Pathipati Venchalalah -DHR

1. Challa Parameswari & Others -JDRs

1. చల్లా పరమేశ్వరి W/o రవీంద్రరెడ్డి
2. చల్లా వజి S/ రవీంద్రరెడ్డి

అల్లూరుపేట, అల్లూరు, నెల్లూరుజిల్లా

పై నెంబరు పిటిషనరు వీరి జాతి రాబ్దుకొనుటకు ఇ. పి. దాఖలు చేసినం నంబున్నయిందు విషయమై మీకు నోటీసు నిమిత్తం 8-3-88 నేరికి వాయిదా వేసి నందున ఆ రోజు ఉదయం 10 గంటలకు ఖుద్దునగాని, వకీలుగారి ద్వారాగాని హాజరై తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానింపబడును.

కె. వి. సుబ్బారావు
పిటిషనరు అడ్వకేటు

In the Court of the District Munsil-Kota

O. S. No. 309/1987

State Bank of India-Vidyanagar -Plaintiff

1. Duvvuru Sankar Reddy
2 Perneti Raghurami Reddy
3 Satukumati Subrahmanyam -Defendants

SUIT NOTICE to D-1 to D-3

Whereas the Plaintiff has filed the above Suit against you for outstanding of Crop loan, You are hereby required to appear before the above Court in person or by pleader on 8-3-88 at 10-30 A. M. and State your contest if any failing which the Suit will be heard and decided in your absence.

T K. Srinivasan
Advocate

సంధ్యాల సబార్డినేటు జడ్జి కోర్టులో

O. S. No. 106/82

I. A. No. 190/86

అనుం రామిరెడ్డి —వాది

అవుల నారాయణరెడ్డి మిగిలా —ప్రతివాదులు.

18 ప్రతివాది వరం వీడుట వర్తిమను

18 ప్రతివాది అడ్రసు:

M. Hussain Reddy aged about 40years S/o Chinni Reddy, Hindu, Engineer M. I Division, Lalbahadur Nagar, Anantapur.

పై నెంబరు దావాలో 18 ప్రతివాదికి దాంసొప్ప సమ్మన్లు కట్టినాము. కాని ఒక్క సారియూ తీసుకొనలేదు. I A. 190/86 నెంపరతో ఇంజంక్షన్ పిటిషనులోకూడా దాంసొప్ప బిటీసులు కట్టినాము. కాని ఒక సారియూ ముట్టలేదు. పై దావాలో 18వ ప్రతివాది హాజరు అగుటకు 8-8-1988 తేదిన వుంటున్నది. కనుక ఆ తనకు కోర్టుకు హాజరయి విరైన ఆక్షేపణయున్న యెడల తెలుపుకొనవలసినది. ఆట్లు తెలుపుకొనని యెడల మీ పరోక్షమున దావాలోని ఐ.ఎ. 190/86 అక్షితోను ఎక్సపార్టిగా తీర్మానింపబడును; అని దండురూపంగా తెలుపబడినది.

డి. వి. రామచంద్రారెడ్డి
వాదివరం అడ్వొకేటు

In the Court of the District Munsif, Kota

O. S. 188/87

State Bank of India Vidyanagar -Plaintiff

K. Parusurami Reddy & Others -Defendents

To Kaveri Venkata Subba Laxmi W/o Parusurami Reddy Tinnelapudi Village, Kota Mandalam, Nellore District.

SUIT NOTICE

